ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం

హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 01.03.2025 సమయం 1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. వచ్చే దశాబ్దానికి రాష్ట్రాన్ని ట్రిలియన్ ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర IT పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

2.SLBC సొరంగంలో గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

3. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపు రాష్ట్రంలో పర్యటించనున్నారు.

4.రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**GROWTHX2025:**

వచ్చే దశాబ్దానికి రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర IT పరిశ్రమల శాఖ మంత్రి D శ్రీధర్ బాబు చెప్పారు. హైదరాబాద్ లోని HICC లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ – FTCCI, ఏర్పాటు చేసిన మొట్టమొదటి GrowthX2025 సదస్సును మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ... రాష్ట్రాన్ని ట్రిలియన్ ఆర్ధిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పలు విధానపారమైన నిర్ణయాలు తీసుకుందన్నారు. గ్రోత్ X లాంటి సదస్సుల వల్ల సాంకేతిక పరిజ్ఞానన్ని అందిపుచ్చుకోవటంలో పరిశ్రమలు సవాళ్ళను అధిగమిచగలుగుతాయని అభిప్రాయపడ్డారు. దైనందిన జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పాత్ర పెరుగుతోందనీ చెప్తూ, పరిశ్రమల ఉత్పాదకతనూ , లాభాలనూ పెంచుకోవటానికి నూతన పరిజ్ఞానాలను వేగంగా అందుపుచ్చుకోవాలని మంత్రి చెప్పారు. నూతన టెక్నాలజీల పట్ల ముఖ్యంగా చిన్న

మధ్యతరగతి పరిశ్రమలకు అవగాహన పెంచటానికి  FTCCI లాంటి సంస్థలు చొరవ చూపాలని సూచించారు. పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ సహా     పరిశ్రమల అధినేతలు ఈ సదస్సుకు హాజరయ్యారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసరించటంలో  MSME లూ ఎదుర్కొంటున్న సవాళ్ళపై ఈ సదస్సు దృష్టిపెడుతోంది.

------MSL

**SLBC**

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ -  SLBC సొరంగంలో గల్లంతైన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్ నుంచి SLBC టన్నెల్ ప్రమాద ప్రాంతానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి  , ఎక్సైజ్ శాఖ  మంత్రి జూపల్లి కృష్ణారావు , ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి , ప్రత్యేక కార్యదర్శి అరవింద్ కుమార్ బయలుదేరి వెళ్లారు. టన్నెల్ వద్ద సహాయక చర్యలు వారు పర్యవేక్షించనున్నారు.   GPR  రాడార్ కార్మికులు చనిపోయినట్లు గుర్తించిందని పలు మీడియాల్లో ప్రచారం కాగా నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఖండించారు. ఇప్పటి వరకు అలాంటి సమాచారం లేదని  , అవన్నీ ఫేక్ వార్తలని స్పష్టం చేశారు. సమాచార పౌరసంబంధాల శాఖ ఇచ్చే వివరాలనే ప్రసారం చేయాలని ఆయన  మీడియాను కోరారు.

PTC, NAGAR KARNOOL

**SLBC-CPM**

SLBC టన్నెల్ ప్రమాద ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నిపునులతో కమిటీ చేసి న్యాయ విచారణ చేపట్టాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లి డిమాండ్ చేశారు. నల్లగొండలోని సిపిఎం పార్టీ  కార్యాలయంలో ఆయన ఈరోజు విలేఖరులతో మాట్లాడుతూ... టన్నెల్ ప్రమాదంపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కారణాలు వెల్లడించడం లేదని.. మరోవైపు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రేక్షక పాత్ర పోషిస్తోందని వెస్లి విమర్శించారు.

PTC, Nalgonda

## REV. PM-NXT CONCLAVE

21వ శతాబ్దంలో భారత్ ఆవిర్భవిస్తున్న క్రమాన్ని ప్రపంచం యావత్తు ఆసక్తితో గమనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలోని భారత మండపంలో ఈరోజు 2025 సెక్స్ట సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు భారత్ ను గురించి పరిచయం చేసుకునేందుకు మన దేశానికి రావాలని భావిస్తున్నారని అన్నారు . 2020 జాతీయ విద్యా విధానం గురించి ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి భారత దేశంలో యువజనలు అత్యధిక ప్రాధాన్యత అని టెక్స్ట బుక్స్ లో పరిజ్ఞానాన్ని దాటి ఆలోచించే అవకాశం నీ విద్యార్థులకు నూతన విద్యా విధానం ఇచ్చిందని ప్రధానమంత్రి చెప్పారు. మన దేశంలో నిరంతరాయంగా సానుకూలమైన వార్తలు వినవస్తుంటాయని రోజు కొత్త విషయాలు జరుగుతాయి కనుక వార్తలను ప్రత్యేకంగా కృత్రిమంగా తయారు చేయవలసిన అవసరం లేదని ఆయన అన్నారు . ఒకల్ ఫర్ లోకల్ ఫర్ గ్లోబల్ అనే నినాదాలు దేశానికి ఈనాడు ఆ దార్శనికత వాస్తవ రూపం దాలుస్తోందని ప్రధానమంత్రి అన్నారు . కనీస ప్రభుత్వం గరిష్ట పాలన అనే నినాదంతో తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేస్తున్నామని ఆయన చెప్పారు.

**NSD**

**EAPCET**

ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే EAP-CET దరఖాస్తుల స్వీకరణ ఈ రోజు ప్రారంభమైంది. ఈనెల 4 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని సెట్ కన్వీనర్ దీన్ కుమార్ తెలిపారు. గత నెల 25 నుంచే దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావాల్సి ఉండగా 15 శాతం నాన్ లోకల్ కన్వీనర్ కోటా అంశంపై స్పష్టత కోసం ప్రభుత్వం వాయిదా వేసింది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకు అమలవుతున్న 15 శాతం నాన్ లోకల్ కోటాను రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది.
PN

**INTER EXAM**

రాష్ట్రంలో ఈనెల  5వ తేది నుంచి ప్రారంభం కానున్న  ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. పరీక్షల నిర్వహణపై నిన్న సాయంత్రం ఆమె వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ...
కాపీయింగ్ కి ఆస్కారం లేకుండా చూడాలని , చేతి గడియారాలు సహా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదన్నారు. ఈనెల 5 నుంచి 25 వరకు పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను శాంతికుమారి ఆదేశించారు.

Desk

**INTER EXAMS NALGONDA**

నల్గొండ జిల్లాలో ఇంటర్ పరీక్షలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పరీక్షలకు జిల్లాలో 28 వేల 722 మంది కోసం 57 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

PCT, NLG

**INTER SIRICILLA**

రాజన్న సిరిసిల్లా జిల్లాలో ఇంటర్ పరీక్షలకు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి  చేశామని, కలెక్టర్ సందీప్కుమార్ ఝా తెలిపారు. జిల్లాలో మొదటి , రెండవ సంవ త్సరానికి సంబంధించి 9వేల 310మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

PTC, Siricilla

**ASIFABAD**

ఇంటర్ పరీక్షలకు ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి కళ్యాణి తెలిపారు. తెలిపారు. జిల్లాలో మొత్తం 10  ,043 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాస్తు  న్నారని,  పరీక్షలకు సంబంధించిన సిఎస్  ,  డివోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి దిశా నిర్దేశం చేసినట్లు ఆమె వివరించారు.

PTC, ASIFABAD

**VICE PRESIDENT**

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ రేపు రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఉపరాష్ట్రపతి ఐఐటి హైదరాబాద్ ను సందర్శించి , అధ్యాపకులు, విద్యార్థులతో ముచ్చటిస్తారు. నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో ఉప రాష్ట్రపతి పాల్గొని , రేపు రాత్రికి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు. ఉప రాష్ట్రపతి పర్యటనకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

PN

**THEENMAR MALLANNA**

శాసన మండలి సభ్యులు సీహెచ్ నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ ప్రకటించింది. ఇటీవల ఓ సభలో మల్లన్న చేసిన పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలకు వివరణ కోరగా, ఆయన దానిపై స్పందించకపోవడంతో క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు చిన్నారెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు బహిష్కరణ ఉత్వర్వులను ఈ రోజు జారీ చేశారు.

MSL

**YADAGIRI GUTTA**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 11 రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాల్లో , ఈనెల 8న స్వామి వారి తిరుకళ్యాణోత్సవం నిర్వహిస్తారు. కాగా , ఈ సాయంత్రం గరికపాటి నరసింహారావు ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయం లోపల, బయట కొండ చుట్టూ విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు

చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలియజేశారు.

PN

**WEATHER UPDATE**

రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. 39 డిగ్రీల సెల్సియస్ వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్తూ అన్ని జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న భద్రాచలంలో అత్యధికంగా 38.3 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని పేర్కొంది. కాగా , మార్చి, ఏప్రిల్, మే నెలల్లో తీవ్రమైన వడగాలులు వీస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.

PN

**NIRMAL COLLECTOR**

ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులను కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ లోని నటరాజ్ నగర్ ప్రభుత్వ వెనకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని ఆయన నిన్న రాత్రి సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.

PTC, NIRMAL

**TG AADHAR CARD**

ఆధార్ కార్డు లేకపోయినా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు తెలియజేసింది. ఉస్మానియా ఆస్పత్రిలో ఆధార్ కార్డు చూపించకపోతే వైద్య చేయడం లేదంటూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. దీనిపై న్యాయస్థానం ప్రభుత్వ స్పందనను అడగగా... ఉస్మానియాతో పాటు ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనైనా ఆధార్

లేకున్నా వైద్యం అందిస్తామని, భవిష్యత్తులోనూ ఇదే కొనసాగుతుందని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. దీంతో ధర్మాసనం ఆ వ్యాజ్యాన్ని ముగించింది.

Desk

**HIGH COURT-MULTIPLEX**

రాష్ట్రంలో 16 ఏళ్లలోపు పిల్లలను మల్టిప్లెక్స్ థియేటర్లలో నాలుగు షోలకు అనుమతిస్తూ హైకోర్టు ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఈ ఏడాది జనవరి 21న ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. మరోవైపు రాష్ట్రంలో బినిఫిట్ , ప్రీమియర్, స్పెషల్ షోలకు అనుమతి నిరాకరిస్తూ... తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది.

Desk

**RAMDAN**

రంజాన్ మాసం రేపటి నుంచి ప్రారంభం కానున్నట్లు ఇస్లాం పెద్దలు ప్రకటించారు. మన దేశంలో నిన్న ఎక్కడా నెలవంక దర్శనం కాకపోవడంతో రేపటి నుంచి ఉపవాసాలు చేపట్టనున్నారు. కాగా , సౌదీ అరేబియాలో నెలవంక దర్శనం కావడంతో ఈ రోజు నుంచే అక్కడ రంజాన్ మాసం ప్రారంభమైంది.

Desk

**MEDAK DEATHS**

మెదక్ జిల్లా ఏడుపాయల వద్ద ఈరోజు స్నేహితులతో కలిసి స్నానానికి దిగిన నలుగురు యువకుల్లో ఇద్దరు మృతి చెందారు. గజఈతగాళ్లు వెలికితీసిన మృతదేహాలను మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

Desk